# చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి




చందుర్తి: చల్మెడ సమక్షంలో తన అనుచరులతో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎంపీపీ పెంటయ్య; మ్యానిఫెస్టోను చూపిస్తూ ప్రచారం చేస్తున్న చల్మెడ కూతురు నిహారిక

వేములవాడ రూరల్, నవంబర్ 24 : వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నయాకులు ఇంటింటా ప్రచారం చేశారు. అనుపురంలో జడ్పీటీసీ మ్యాకల రవి ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నాంపెల్లి, శాత్రాజుపల్లి, వట్టెంల, హన్మాజీపేట, మల్లారం గ్రామాల్లో ప్రచారం జోరుగా సాగుతుంది. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణారావు, శ్రీనివాస్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌ను ఆదరించండి

రుద్రంగి, నవంబర్ 24: అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం రుద్రంగిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. చల్మెడ గెలుపునకు ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కేసీరెడ్డి నర్సారెడ్డి, బండారి నర్సయ్య, మరిగడ్డ సతీశ్, దుబ్బ రవి, బోయ నర్సారెడ్డి, తలారి నర్సయ్య, మంచె రమేశ్, మరిగడ్డ నరేశ్, ప్రదీప్, లింగంపల్లి నర్సయ్య ఉన్నారు.

### కేసీఆర్ పథకాలే శ్రీరామరక్ష

కోనరావుపేట, నవంబర్ 24: బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలే శ్రీరామరక్ష అని జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ పేర్కొన్నారు. వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేస్తేనే సంక్షేమ పథకాలు ఇంటింటా చేరుతాయని స్పష్టం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచ్ పోకల రేఖ, ఎంపీటీసీ నరసింహాచారి, సింగిల్ విండో డైరెక్టర్ కరెడ్ల రమేశ్‌రెడ్డి, వార్డు మెంబర్ కాసర్ల రాజు పాల్గొన్నారు. సుద్దాలలో చల్మెడకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఎంపీటీసీ మమత, నేతలు కచ్చకాయల మహేశ్, కాశవేణి మహేశ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్, మాజీ సర్పంచులు కాకరకాయల మంజుల, సుమలత ఉన్నారు.



కోనరావుపేట: మండల కేంద్రంలో చల్మెడకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నేతలు

### తండ్రికి మద్దతుగా తనయ ప్రచారం

చందుర్తి, నవంబర్ 24: వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా కట్ట లింగంపేట లో బీఆర్ఎస్‌శ్రేణులు, చల్మెడ కూతురు నిహారిక శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సర్పంచ్ ఏనుగుల జమున, ఉప సర్పంచ్ పరశురాములు, గ్రామాధ్యక్షుడు మోత్కుపల్లి జలంధర్, మాజీ సర్పంచ్ గంద్ర లక్ష్మణ్‌రావు, వార్డు సభ్యులు దువ్వ లక్ష్మీరాజం, బోడపట్ల కుంటయ్య, నాయకులు తిరుపతి, వనిత, గంగాజల ఉన్నారు.

### బీఆర్ఎస్ లోకి మాజీ ఎంపీపీ

బీజేపీ సీనియర్ నాయకుడు, చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య శుక్రవారం తన అనుచరులతో కలిసి చల్మెడ నివాసంలో జడ్పీ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెంటయ్య మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్లలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని చూసి బీఆర్ఎస్‌లో చేరినట్లు వెల్లడించారు.




వేములవాడ రూరల్: అనుపురంలో ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ రవి, సర్పంచ్ వెంకటరమణారావు, రుద్రంగి: మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ, నాయకులు

## సంక్షేమ సారథికి మద్దతునివ్వండి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల/సిరిసిల్ల టౌన్, నవంబర్ 24: సంక్షేమ సారథి సీఎం కేసీఆర్‌కు మద్దతునివ్వాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సిరిసిల్ల తెలంగాణభవన్‌లో సిరిసిల్ల నియోజకవర్గ పాస్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంత్రి కేటీఆర్ సారథ్యంలో సిరిసిల్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. సిరిసిల్ల రూపురేఖలు మార్చిన మంత్రి కేటీఆర్‌కు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఇక్కడ టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, ఫుడ్ కార్పొరేషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్, బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్, పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్, నియోజకవర్గంలోని పాస్టర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో గౌడన్నలకు సముచిత స్థానం

గంభీరావుపేట, నవంబర్ 24: సీఎం కేసీఆర్ పాలనలో గౌడన్నలకు సముచిత స్థానం కల్పించారని నాఫ్సకాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం గంభీరావుపేటలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు చేరాల వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గౌడకుల బాంధవుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మంత్రి కేటీఆర్ చొరవతో జిల్లాలోని గౌడన్నలకు గిరక తాళ్ల పెంపకం, బీమా సదుపాయాన్ని కల్పించారన్నారు. మంత్రి కేటీఆర్‌కు గౌడ కుల బాంధవులు మద్దతివ్వాలని కోరారు. మంత్రి కేటీఆర్ చొరవతోనే నియోజకవర్గంలో గీతన్నల రాత మారిందని గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్ పేర్కొన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, గంభీరావుపేట ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, మాజీ సర్పంచ్ పాపాగారి భూలక్ష్మి, గౌడ సంఘం నేతలు దేవాగౌడ్, బుచ్చెల్లి బాల్‌రాజ్‌గౌడ్, బెందె కృష్ణమూర్తిగౌడ్, పాపాగారి శంకర్‌గౌడ్ ఉన్నారు.



గౌడ కులబాంధవుల సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రావు

## రాజన్న ఆలయానికి కార్తీక శోభ

వేములవాడ టౌన్, నవంబర్ 24: రాజన్న ఆలయానికి కార్తీకశోభ సంతరించుకుంది. శుక్రవారం వేకువజాముననే భక్తులు స్నానాలు ఆచరించి క్యూలో నిలబడి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ కళాభవన్‌లో భక్తులు కల్యాణ మొక్కులు నిర్వహించుకున్నారు. ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు రూ.21 లక్షల ఆదాయం సమకూరినట్లు, 25 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఈవో కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఏఈవోలు, పర్యవేక్షకులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

### ఘనంగా తులసీ కళ్యాణం

కార్తీక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో అర్చకులు తులసీ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో తులసి చెట్టుకు పూజలు నిర్వహించారు. తులసిదళాన్ని ధాత్రి నారాయణుడిగా ఉసిరిక చెట్టుకు రాధ, రుక్మిణి, సత్యభామ సమేతంగా కృష్ణునికి వివాహం జరిపించడం అనాదిగా వస్తున్న ఆచారమని పండితులు పేర్కొన్నారు. దేవదానవులు క్షీరసాగర మథనం చేసిన రోజును క్షీరాబ్ధి ద్వాదశి అని, చిలుకు ద్వాదశి అని అంటారన్నారు.

## హత్యాయత్నం కేసులో ఒకరికి జైలు

వేములవాడ, నవంబర్24: హత్యాయత్నం కేసులో సింగిరెడ్డి వెంకటేశ్‌కు మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ వేములవాడ సబ్ కోర్టు న్యాయమూర్తి సత్తు రవీందర్ శుక్రవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. బోయినపల్లి మండలం నీలోజిపల్లెకి చెందిన కొనకటి లచ్చిరెడ్డి బంధువుల అమ్మాయికి అదే గ్రామానికి చెందిన సింగిరెడ్డి వెంకటేశ్‌తో వివాహం జరిగింది. వెంకటేశ్ తరచూ తన భార్యతో గొడవపడగా ఆమె తల్లి గారి ఇంటికి వెళ్లింది. తన భార్య కాపురానికి రాకపోవడానికి కారణం లచ్చిరెడ్డి అని అతడిపై వెంకటేశ్ కక్ష పెంచుకున్నాడు. దీంతో 2022 జనవరి 14న మధ్యాహ్నం గొడ్డలి పట్టుకొని లచ్చిరెడ్డి పై దాడి చేసేందుకు అతడి ఇంటికి వెళ్లగా ఇంట్లో లేకపోవడంతో అతడి భార్య యాదమ్మ పై దాడికి ప్రయత్నించగా తప్పించుకుంది. ఈ ఘటనపై యాదమ్మ ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు వెంకటేశ్‌పై కేసు నమోదు చేయగా అప్పటి సీఐ బన్సీలాల్ దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్ కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు. సాక్షాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి వెంకటేశ్‌కు మూడు నెలల జైలు శిక్ష లేదా రూ.వేయి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## సిరిసిల్లలో ఫ్లాగ్ మార్చ్

తెలంగాణ చౌక్, నవంబర్ 24: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి కేంద్ర బలగాలతో పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల టౌన్ సీఐ ఉపేందర్ పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలు నిస్పక్షపాతంగా నిర్వహించేందుకు కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు వెల్లడించారు. ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలక పాత్ర వహిస్తాయని, ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలతో కూడిన బీఎస్ఎఫ్ సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారని తెలిపారు. ఇక్కడ పోలీస్, బీఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడి మృతి

ముస్తాబాద్, నవంబర్ 24: విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన పోతుగల్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతుగల్‌కు చెందిన జంగ నాంపెల్లి సౌందర్య కుమారుడు శ్రీనివాస్ (24) గ్రామాల్లో విద్యుత్ పనులు చేస్తున్నాడు. గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్‌పైకి ఎక్కి రిపేర్ చేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్కగానొక్క కొడుకు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందడం తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. సమాచారం తెలిసిన మంత్రి కేటీఆర్ ఫోన్ ద్వారా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

## కండక్టర్ నిజాయితీ...

- రూ.లక్ష విలువైన ల్యాప్‌టాప్ అప్పగింత

కలెక్టరేట్, నవంబర్ 24: సిరిసిల్ల డిపో బస్ వరంగల్ నుంచి వేములవాడ వస్తుండగా రూ.లక్ష విలువైన ల్యాప్‌టాప్ ప్రయాణికుడు బస్సులో మరిచిపోగా కండక్టర్ ఆర్ శంకరయ్య నిజాయితీగా బాధితుడికి అప్పగించాడు. శుక్రవారం వరంగల్ నుంచి వేములవాడకు బయలు దేరిన బస్సులో బ్యాంకు ఉద్యోగి సుంకరి వినీత్ తన ల్యాప్‌టాప్‌ను బస్సులో మరిచిపోయాడు. కండక్టర్ శంకరయ్య దానిని సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్ ద్వారా బ్యాంకు ఉద్యోగి వినీత్‌కు డిపోలో అందజేశారు. ఈ సందర్భంగా సుంకరి వినీత్ ఆర్టీసీ కండక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డిపో మేనేజర్ మనోహర్ కండక్టర్ శంకరయ్యను అభినందించారు. ఇక్కడ ఎస్‌టీఐ సారయ్య, ఆర్టీసీ హెడ్‌గార్డ్ వెంకన్న, శ్రీనివాస్ ఉన్నారు.